క్లుప్తంగా

నేడు రథసప్తమి వేడుకలు

రేగొండ: మండలంలోని కొడవటంచ లక్ష్మీనృసింహస్వామి ఆలయ ప్రాంగణంలో నేడు (శుక్రవారం) రథసప్తమి వేడుకలు నిర్వహించనున్నట్లు ఈఓ బిల్లా శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

మండల కమిటీ ఎన్నిక



శ్రీధర్, అధ్యక్షుడు అశోక్, ప్రధాన కార్యదర్శి

మహాముత్తారం: తెలంగాణ పీఆర్టీయూ మండల కమిటీని గురువారం మండలకేంద్రంలో ఆ శాఖ జిల్లా అధ్యక్షుడు బుచ్చిరాములు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కొల్లూరి శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శిగా పంజాల అశోక్‌ను ఎన్నుకున్నారు. తమ నియామకానికి సహకరించిన తెలంగాణ పీఆర్టీయూ రాష్ట్ర, జిల్లా నాయకులకు శ్రీధర్, అశోక్ ధన్యవాదాలు తెలిపారు.

పీఏసీఎస్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం



కాటారం: కాటారం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ చల్ల నారాయణరెడ్డిపై పాలకవర్గానికి చెందిన ఏడుగురు సభ్యులు గురువారం జిల్లా సహకార అధికారి శైలజకు అవిశ్వాస తీర్మాన ప్రతిని అందజేశారు. 13 మంది పాలకవర్గం సభ్యులలో మెజార్టీ సభ్యులు అవిశ్వాసంకు అనుకూలంగా ఉన్నట్లు తెలిసింది. ఇటీవల 11 మంది పాలకవర్గ సభ్యులు క్యాంపునకు తరలివెళ్లి ప్రస్తుత చైర్మన్‌పై అవిశ్వాసం ప్రకటించినట్లు సమాచారం.

నియామకం

మంగపేట: మండలంలోని రాజుపేటలో టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కార్యవర్గం ఎన్నికలు జిల్లా కార్యదర్శి వెంకటస్వామి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. అధ్యక్షుడిగా గుండం పురుషోత్తం, ఉపాధ్యక్షుడిగా మోడెం హనుమంతరావు, ప్రధాన కార్యదర్శిగా జాటోత్ సురేష్‌నాయక్, కోశాధికారిగా శ్రీరాములు సతీష్‌కుమార్, కార్యవర్గ సభ్యులుగా కట్ల సారయ్య, తడం రంజిత్‌కుమార్, బంగారు విజయ, దారం ప్రవీణ్‌కుమార్, కొమరం శ్రీనివాసరావు, తల్లాడి జోష్నేశ్వర్ రావు, బండ్ల రాంబాబు, మాలోత్ రాజు, ఆగబోయిన వెంకటేశ్వర్లు, మహిళా అధ్యక్షురాలుగా సనప గంగాభవాణి ఎన్నికయినట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన ఆసంఘం సీనియర్ కార్యకర్త గడ్డం శ్రీనివాస్ తెలిపారు.

సేవాలాల్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి



రేగొండ: సేవాలాల్ జయంతి వేడుకల్లో ప్రధానోపాధ్యాయుడు సతీష్‌రెడ్డి, నాయకులు

రేగొండ: బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్‌ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని ప్రధానోపాధ్యాయుడు కామిడి సతీష్‌రెడ్డి అన్నారు. మండలంలోని రామన్నగూడెం తండా పాఠశాల ఆవరణలో గురువారం సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ.. అహింసా సిద్ధాంతాన్ని కాకుండా సేవాలాల్ మహారాజ్ బంజారా జాతి సన్మార్గంలో నడవడానికి కృషి చేశారన్నారు. అనంతరం విద్యార్థులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవీన్, ఉపాధ్యాయుడు కుసుమ వెంకటేశ్వర్లు, గిరిజన మోర్చా నాయకులు రాజేందర్, చందు, వినోద్, అనిల్, జగన్, లక్ష్మణ్, రాహుల్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

భూపాలపల్లి రూరల్: బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సేవా సంత్ సేవాలాల్ 285వ జయంతిని పురస్కరించుకొని గురువారం భూపాలపల్లి పట్టణంలో పైలట్ కాలనీలో భార్గవ్ గణాంక అధికారి (ఆర్డీఓ కార్యాలయం) తన గృహంలో హోమం నిర్వహించి భోగ్ బండారో చేసి భగవంతుడికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా అధికారి భార్గవ్ మాట్లాడుతూ.. ఫిబ్రవరి 15వ తేదీన బంజారాల ఆరాధ్య దైవం అయినటువంటి సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా యవత్ దేశంలోని బంజారాలు భోగ్ బండారో కార్యక్రమం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నో దశాబ్దాలుగా ప్రభుత్వానికి వినతులు సమర్పించిన జయంతి సందర్భంగా నేడు బంజారా జాతికి ప్రభుత్వం ప్రత్యేక సెలవు దినంగా ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పైలట్ కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేటలో..

గోవిందరావుపేట: శ్రీ సంత్ సేవాలాల్ మహారాజు జయంతి ఉత్సవాలు ఎల్ఎహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు లకావత్ నరసింహ నాయక్, టీఎస్‌టీఈఏ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని వందన స్కూల్ గ్రౌండ్లో జయంతి ఉత్సవాలు నిర్వహించారు. భోగ్ బండారో నరసింహ నాయక్ చేతుల మీదుగా నిర్వహించి సేవాలాల్ మహారాజు కి నైవేద్యం సమర్పించి, మేరమ్మ తల్లికి టెంకాయ సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన తహసీల్దార్ సృజన్ మాట్లాడుతూ.. సేవాలాల్‌ను ఆదర్శంగా తీసుకోవాలని వారి అడుగు జాడల్లో నడవాలని బంజారా సమైక్యత పెంపొందే విధంగా వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మమత, ఆర్ఐలు సుధాకర్, రాజేందర్, డాక్టర్ పోరిక చంద్రకాంత్, ఎంఈఓ గొంది దివాకర్, గౌరవ అధ్యక్షుడు రఘురాం, జగన్నాయక్, రఘు, మున్న, రాజన్న నాయక్, శివరాం, హరి సింగ్, సమ్మయ్య, రాజు మోహన్ నాయక్, వాగా, సుఖ్య నాయక్, వీర్ నాయక్, బాబురావు, దేవా నాయక్, బిక్కు నాయక్, వెంకట రమణ నాయక్, బాలాజీ, రాజు, రవీందర్, జగన్, గౌతమి, మౌనిక, రోజా, అనూష, రమ్య, శ్రావణితో పాటు తదితరులు పాల్గొన్నారు.



గోవిందరావుపేట: నైవేద్యం సమర్పిస్తున్న తహసీల్దార్ సృజన్, నరసింహా నాయక్

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి



బ్యాంకును ప్రారంభిస్తున్న చైర్మన్ శోభ

మొగుళ్లపల్లి: తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు చైర్మన్ వై శోభ అన్నారు. గురువారం మండలంలోని మొట్లపల్లి గ్రామంలో బ్యాంకు 427వ శాఖను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లోని మహిళలు, రైతులు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలన్నారు. గ్రామీణ బ్యాంకు ద్వారా అందించే పలు రకాల సేవలను ఆమె వివరించారు. డిపాజిట్లు, లోన్స్ బంగారంపై అత్యధిక రుణసదుపాయం కలదు అన్నారు. రైతులకు క్రాప్‌లోన్స్, ట్రాక్టర్, మార్ట్‌గేజ్ లోన్స్, ఇళ్లు నిర్మించుకోవడానికి, కొనడానికి హౌజింగ్ లోన్స్ కూడా ఇస్తామన్నారు. మహిళలకు పావలారెడ్డి రుణాలు, వ్యాపారస్తులకు వ్యాపార వాణిజ్య రుణా సదుపాయం కలదన్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ తిరుపతి, రీజినల్ మేనేజర్ ప్రభుదాస్, ఎస్ఎమ్ఓ రాజు, బ్యాంకు మేనేజర్ దిలీప్‌కుమార్, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నీటి సమస్య రాకుండా చూడాలి



సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ సుభద్ర

మహాముత్తారం: వచ్చేది వేసవి కాలం కావడంతో గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా చూడాలని ఎంపీపీ రత్నం సుభద్ర అధికారులకు సూచించారు. గురువారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ మాట్లాడారు. స్పెషల్‌శానిటేషన్‌లో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో గ్రామ ప్రతేకాధికారులు క్రమం తప్పకుండా శానిటేషన్ నిర్వహించాలని సూచించారు. ప్రజాపాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను మొబైల్ ద్వారా అప్‌లోడ్ చేసుకొని ఆన్‌లైన్ చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఎం శ్రీనివాస్‌రావు, తహసీల్దార్ శ్రీనివాస్, మండలస్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ లింగమల్ల శారద పాల్గొన్నారు.

పలువురి బైండోవర్

మహాముత్తారం: అడవి జంతువుల వేట కోసం విద్యుత్ తీగలను ఉపయోగించే మండలంలోని నిమ్మగూడెం గ్రామానికి చెందిన ఆరుగురి వ్యక్తులను గురువారం తహసీల్దార్ శ్రీనివాస్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు. అడవి జంతువుల కోసం విద్యుత్ తీగలు వాడినట్లయితే వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

విశ్వకర్మ పథకాన్ని వినియోగించుకోవాలి

జిల్లా పరిశ్రమల అధికారి సురేష్



మాట్లాడుతున్న జిల్లా పరిశ్రమల అధికారి సురేష్

భూపాలపల్లి రూరల్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని జిల్లాలోని వివిధ కుల వృత్తుల వారు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిశ్రమల అధికారి సురేష్ అన్నారు. జిల్లాకేంద్రంలోని భారత్ ఫంక్షన్‌హాల్‌లో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన డీపీఓ నారాయణరావు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ద్వారా 18 రకాల వృత్తి కళాకారుల నైపుణ్యాలను పెంపొందించే విధంగా శిక్షణ అందించడంతో పాటు టూల్ కిట్లు, పరికరాలు పంపిణీ చేస్తారన్నారు. విశ్వకర్మ పథకం కోసం అర్హులు గ్రామాల్లోని సీఎస్‌ఈ కేంద్రాల్లో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సీఎస్‌ఈ జిల్లా మేనేజర్ మధూరి తెలిపారు. ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ నవీన్‌కుమార్ మాట్లాడుతూ వస్తువుల ఉత్పత్తి, మార్కెటింగ్ ప్రచారంలో ఈ పథకం ప్రాముఖ్యతను ఆయన వివరించారు. జిల్లాలోని చేతివృత్తిదారులకు ఈ పథకాన్ని విస్తృతంగా ప్రచారం చేయడంతోపాటు, చేతివృత్తిదారులకు ప్రయోజనం కలిగేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ప్రాజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు భీమారపు సత్యనారాయణ, లీడ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి, ఎంప్లాయిమెంట్ అధికారిణి శ్యామల, ఐటీఐ ప్రిన్సిపాల్ జగన్‌మోహన్‌రెడ్డి, అధికారులు సత్యనారాయణ, సిద్దార్థరెడ్డి పాల్గొన్నారు.

సిబ్బంది సేవలు మరువలేనివి



కార్మికులను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ఏటూరునాగారం: గ్రామ పంచాయతీ సిబ్బంది సేవలు మరువలేనివని ఎంపీపీ అంతటి విజయ, జెడ్పీకోఆప్షన్ సభ్యురాలు వలియాబీ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సఫాయిలను, సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ప్రత్యేక ఏడు రోజుల పారిశుద్ధ్య పనుల ముగింపు గ్రామ సభలో భాగంగా సిబ్బందిని సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న వార్డుల వారిగా సమస్యలను గుర్తించి పరిష్కారం చూపాలన్నారు. సమస్యలుంటే నేరుగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ దామోదరస్వామి, రామ్మూర్తి, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, సిబ్బంది దయాకర్, లక్ష్మీనారాయణ, వెంకన్న, స్వామి, సుందరంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సేవలతోనే గుర్తింపు

ప్రజాస్వామ్యంలో ప్రజలకు సేవ చేస్తేనే గుర్తింపు లభిస్తోందని ఎంపీటీసీ జాడి లక్ష్మీనారాయణ, కూనూరు మహేష్, చల్లగురుగుల దళపతి, తీగల చంద్రం, దేవులపల్లి సమ్మయ్య అన్నారు. శంకరాజుపల్లి గ్రామ సర్పంచ్‌గా పదవికాలం ముగించుకున్న అనుముల శకుంతల ముకుందరావులతో పాటు పాలక వర్గాన్ని గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాటిపెల్లి పెద్దలక్ష్మి, ఆత్మూరి లక్ష్మి, నూకల తులసి, కేశవులు, లక్ష్మీనారాయణ, భిక్షపతి, శ్రీదేవి, వల్స సత్యం, రాంబాబు, రాజేష్, చేతన్, సంతోష్, సంపత్ నరేష్ పాల్గొన్నారు.



కారోబార్ రాజును సన్మానిస్తున్న సాంబశివరావు



శంకరాజుపల్లిలో..

రాంనగర్ సమస్యలపై దృష్టి

కోయగూడ ఎల్లాపురం(రాంనగర్) గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని గ్రామ స్పెషల్ ఆఫీసర్ సాంబశివరావు అన్నారు. గురువారం మండలంలోని కోయగూడ ఎల్లాపురం పంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ్య సిబ్బందిని సన్మానించారు. అలాగే గ్రామ పరిధిలోని లంబాడీతండా అంగన్‌వాడీ కేంద్రాన్ని స్పెషల్ ఆఫీసర్ సాంబశివరావు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో కారోబార్ రాజు, సందీప్, కల్యాణ్, జడ్డి మహేందర్, గార ఆనంద్, మల్లయ్య, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

జయమ్మ సంస్మరణ సభ

గోవిందరావుపేట: మండల కేంద్రంలోని పస్రా పాఠశాలలో నాలి జయమ్మ సంస్మరణ సభను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వన్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ.. జయమ్మ విద్యాబోధనలో చాలా మంది విద్యార్థులు ప్రయోజకులు అయ్యారన్నారు. 2015 జూన్ నెల నుంచి 2023 ఫిబ్రవరి వరకు పస్రా పాఠశాలలో 8 సంవత్సరాల పాటు విద్యార్థులకు విద్యాబోధన చేసి తీర్చిదిద్దిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలి జయమ్మ కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ



ఏటూరునాగారం: ఏటూరునాగారం ఎంపీడీఓగా తక్కలపల్లి రాజ్యలక్ష్మీ గురువారం బాధ్యతలను స్వీకరించారు. ఎఫ్ఏసీ ఎంపీడీఓగా ఉన్న కుమార్ నుంచి ఆమె చార్జ్‌ను తీసుకున్నారు. రెండేళ్లుగా ఎఫ్ఏసీ ఎంపీడీఓగానే ఉండడంతో ప్రభుత్వం ఇటీవల బదిలీలో భాగంగా వరంగల్ జిల్లాలోని వర్ధనపేట ఎంపీడీఓగా పనిచేస్తున్న రాజ్యలక్ష్మీ ఏటూరునాగారం ఎంపీడీఓగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, నూతనంగా బాధ్యతలను చేపట్టిన రాజ్యలక్ష్మీని ఎంపీపీ అంతటి విజయ, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, మాజీ సర్పంచ్ రామ్మూర్తి సన్మానించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి రమాదేవి, సూపరింటెండెంట్ ఉమారాణి, సిబ్బంది భిక్షపతి, సురేష్, జీపీ సిబ్బంది వెంకన్న, లక్ష్మీనారాయణను ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో రవి, నగేష్, సిబ్బంది పాల్గొన్నారు.

మంగపేట ఎంపీడీఓగా కృష్ణప్రసాద్



మంగపేట: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా జి.కృష్ణ ప్రసాద్ గురువారం బాధ్యతలను స్వీకరించారు. ఆయనను కార్యాలయ సూపరింటెండెంట్ ఆలేటి సుదర్శన్, సీనియర్ అసిస్టెంట్ నాగేందర్, జూనియర్ అసిస్టెంట్ ఎండీ సఫియాబేగం, కంప్యూటర్ ఆపరేటర్ బిట్రగుంట చరణ్, ఈజీఎస్ సిబ్బంది స్వాగతం పలుకుతూ పుష్పగుచ్ఛాన్ని అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.

మల్హర్‌కు శ్యామ్‌సుందర్



మల్హర్: మల్హర్ మండల నూతన ఎంపీడీఓగా శ్రీ కొల్లోజు శ్యామ్‌సుందర్ గురువారం బాధ్యతలు చే పట్టారు. గతంలో ఎంపీడీఓగా పనిచేసిన నరసింహమూర్తి వరంగల్ జిల్లాకు బదిలీ కాగా మహబూబాబాద్ జిల్లాలో పనిచేస్తున్న శ్యామ్‌సుందర్ ను మల్హర్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఎంపీడీఓగా రాజేంద్ర ప్రసాద్



వెంకటాపురం(కె): వెంకటాపురం ఎంపీడీఓగా గొట్టం రాజేంద్ర ప్రసాద్ గురువారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎంపీడీఓగా విధులు నిర్వహించిన అద్దూరి బాబును భూపాలపల్లి జిల్లాకు బదిలీ చేయటంతో ఆయన స్థానంలో పరకాలలో ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న రాజేంద్ర ప్రసాద్‌ను ఉన్నతాధికారులు బదిలీ చేయటంతో బాధ్యతలను చేపట్టారు.

ఎంపీడీఓగా జయశ్రీ



మొగుళ్లపల్లి: మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓగా జయశ్రీ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన కృష్ణవేణి బదిలీపై వరంగల్ జిల్లా గీసుకొండ మండలానికి వెళ్లగా ఆమె స్థానంలో కరీంనగర్ జిల్లా హుజురాబాద్ విధులు నిర్వహిస్తున్న జయశ్రీని మొగుళ్లపల్లికి బదిలీపై వచ్చారు. కాగా, కృష్ణవేణిని పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు శాలువతో సత్కరించారు.

ఎంపీడీఓగా అనిత



కన్నాయిగూడెం: కన్నాయిగూడెం నూతన ఎంపీడీఓగా అనిత గురువారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం కార్యాలయ సిబ్బంది శాల్వతో సన్మానించారు.

టేకుమట్ల తహసీల్దార్‌గా విజయలక్ష్మి



టేకుమట్ల: టేకుమట్ల తహసీల్దార్‌గా కె.విజయలక్ష్మి గురువారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీల్లో భాగంగా జగిత్యాల జిల్లా నుంచి ఇక్కడి వచ్చారు. ఇక్కడ పని చేసిన మంజుల వరంగల్ జిల్లాకు బదిలీపై వెళ్లారు.

తహసీల్దార్‌గా రవికుమార్



మల్హర్: మల్హర్ మండల నూతన తహసీల్దార్‌గా కుంబాల రవికుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో తహసీల్దార్ పనిచేసిన శ్రీనివాస్ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ మంచిర్యాల్ జిల్లాకు బదిలీ చేసింది. కాగా, కొత్తగోరిపల్లి మండలంలో తహసీల్దార్ పనిచేస్తున్న రవికుమార్‌ను మల్హర్ మండలంకు బదిలీ చేస్తూ ఈమేరకు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

చిట్యాల తహసీల్దార్‌గా ప్రహ్లాద్



చిట్యాల: చిట్యాల తహసీల్దార్‌గా ఆర్.ప్రహ్లాద్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం బదిలీలు చేపట్టారు. అందులో భాగంగా కొంరమ్ భీమ్ జిల్లా ఆసిఫాబాద్ నుంచి ప్రహ్లాద్ ఇక్కడి బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేసిన సుమన్ పెద్దపల్లి జిల్లాకు బదిలీపై వెళ్లారు. అనంతరం బదిలీపై వచ్చిన తహసీల్దార్ ప్రహ్లాద్ ను రెవిన్యూ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీటీ శివకుమార్, ఆర్ఐ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా వీరభద్రం



రేగొండ(కొత్తపల్లిగోరి): కొత్తపల్లిగోరి నూతన తహసీల్దార్‌గా వీరభద్రం గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన రవికుమార్ మల్హర్‌రావు మండలానికి బదిలీ కాగా ఆయన స్థానంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి బదిలీపై వీరభద్రం వచ్చారు. ఆయనకు కార్యాలయంలోని అధికారులు, సిబ్బంది సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

కాళేశ్వరం ఎస్సైగా భవాని సేన్



కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరం ఎస్సైగా పీవీఎస్.భవాని సేన్‌ను నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. మహదేవపూర్-2వ ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న ఆయనను కాళేశ్వరం జోన్ పరిధిలో జరిగిన బదిలీల్లో భాగంగా డీఐజీ ఉత్తర్వుల మేరకు కాళేశ్వరం ఎస్సైగా బదిలీ చేశారు. కాగా నేడు (శుక్రవారం) పోలీస్‌స్టేషన్‌లో బాధ్యతలు తీసుకోనున్నారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన ఎస్సై జే.లక్ష్మణ్‌రావు పెద్దపల్లి టౌన్ పోలీస్‌స్టేషన్‌కు మూడు రోజుల కిందట బదిలీపై వెళ్లారు.

ఆటో బోల్తా.. భక్తులకు గాయాలు

ఎస్ఎస్ తాడ్వాయి: మండలంలోని నార్లాపూర్ చింతల్ సమీపంలో గురువారం ఆటో బోల్తా పడి భక్తులకు గాయాలైయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి.. కొందరు భక్తులు సమ్మక్క సారలమ్మలను దర్శించుకునేందుకు ఆటోలో మేడారం బయలుదేరారు. నార్లాపూర్ చింతల్ సమీపంలో ప్రమాదవశాత్తు ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలోని భక్తులకు గాయాలు కాగా వారిని స్థానికులు, భక్తులు మేడారం ఆస్పత్రికి తరలించి వైద్య చికిత్సలు అందించారు.

విద్యార్థులు నిర్భయంగా పరీక్షలు రాయాలి



మాట్లాడుతున్న డాక్టర్ నమ్రత

ఎస్ఎస్‌తాడ్వాయి: విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా నిర్భయంగా పరీక్షలు రాయాలని సైకియాట్రిస్ట్ డాక్టర్ నమ్రత సూచించారు. మండల కేంద్రంలోని పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఒత్తిడి నిర్వహణ అనే అంశంపై విద్యార్థులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నమ్రత మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు అంటే భయపడొద్దని సూచించారు. ఒత్తిడికి గురి కాకుండా ఒత్తిడిని అధిగమిస్తేనే పరీక్షల్లో విజయం సాధిస్తారన్నారు. సైకాలజిస్ట్ కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికతో చదువుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఒత్తిడిని అధిగమిస్తే తీసుకోవాల్సిన మేళకువలను విద్యార్థులకు ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి పవన్ సూచించారు. విద్యార్థులు ఎవరైనా మానసిక ఒత్తిడికి గురైతే టెలి మానస్ సెంటర్ 14416 కాల్ చేసి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి పీహెచ్‌సీ వైద్యాధికారి చిరంజీవి, అసంక్రమిక వ్యాధుల జిల్లా కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

సన్మానం



సన్మానిస్తున్న గ్రామస్తులు

మహాముత్తారం: మండలంలోని గండికామారం జీపీ కార్యాలయంలో గురువారం గ్రామ స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. అనంతరం ఐదేళ్ల పదవీకాలం పూర్తి చేసుకున్న పాలకవర్గాన్ని శాలువాలతో సన్మానించారు. పంచాయతీ కార్యదర్శి శివకృష్ణ పాల్గొన్నారు.

పేదింటి బిడ్డకు సర్కారు కొలువు



ప్రవీణ్

ఎస్ఎస్ తాడ్వాయి: మండల కేంద్రంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన పేదింటి బిడ్డ సర్కారు కొలువు సాధించాడు. గురువారం ప్రభుత్వం విడుదల చేసిన జూనియర్ లైన్‌మెన్ పోస్టుల్లో నర్సింగాపూర్ గ్రామానికి ముస్క ప్రవీణ్ ఉద్యోగం సాధించాడు. ప్రవీణ్ చిన్నతనంలో తండ్రిని కోల్పోగా తల్లి సౌందర్య మనోధైర్యం కోల్పోకుండా కష్టపడి ప్రవీణ్‌ను ఉన్నత చదువులు చదివించింది. ప్రవీణ్ హనుమకొండలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఎలక్ట్రిషన్ చదివి ప్రభుత్వం జారీ చేసిన లైన్‌మెన్ నోటిఫికేషన్‌కు అప్లయ్ చేసి ఉత్తీర్ణత సాధించి ఉద్యోగం పొందాడు. ప్రవీణ్ ప్రభుత్వ ఉద్యోగం సాధించడంపై కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.